

# మంచి మనిషి

చోళ దేశాన్ని, సింహకేతుడు అనే రాజు పాలించే వాడు. ఆ రాజుకి అధికార గర్వం ఎక్కువ.... అలా అనీ ఆ రాజు చెడ్డవాడు మాత్రం కాదు!

సింహకేతుడి దగ్గర పనిచేసే అధికారులు కానీ, మిగతా ప్రజలు కానీ - సింహకేతుడి ఎదుట నోరు విప్పి మాట్లాడటానికే భయపడి పోయేవారు.

ఒకసారి సింహకేతుడు సభ తీర్చి వుండగా— అనేక విషయాలు చర్చలోకి వచ్చాయి! ఉండి-ఉండి, సింహకేతుడు "నిజమాలోచిస్తే, ఎప్పటికీ మీరంతా, నా సేవకులే కదా?" అన్నాడు గర్వంగా.

ఆ మాటకి సభలోని వారెవ్వరూ ఎదురు చెప్పలేక "అవును, మహా ప్రభూ!" అంటూ తలలూపారు.

కానీ, సింహకేతుడి గర్వము సంగతి తెలిసిన ఒక వృద్ధుడు, 'ఇదే సమయము-ఈతడి గర్వమణచడానికి!' అని మనసులో అనుకుని, మెల్లగా చేతికర్రని ఆధారంగా పట్టుకుని రాజు దగ్గరకు నడచి వెళ్ళాడు. సభంతా నిశ్శబ్దంగా వుంది!

అప్పుడు ఆ వృద్ధుడు, సింహకేతుడ్ని వుద్దేశించి యిలా అన్నాడు: "మహారాజా!....తమరు అన్న మాటలో పూర్తి సత్యం లేదని మనవి చేయడానికి సాహసిస్తున్నందుకు నన్ను క్షమించండి. కానీ, ఈ లోకంలో ప్రతి మనిషి, మరో మనిషికి సేవకుడు కాక తప్పదు!" అని.

అది విన్న రాజుకు పట్టరానంత కోపం వచ్చింది. మొఖం ఎర్రగా జేవురించుకు పోయింది! "అంటే, నేను కూడా ఒకప్పుడు కాకపోతే, ఒకప్పుడు నీకు సేవకుణ్ణి అంటావు అంతేనా?" అన్నాడు.

దానికి ఆ వృద్ధుడు చిరునవ్వు నవ్వి, "అవును, అంతే!" అన్నాడు.

సభలోని వారంతా ఆశ్చర్య పోయారు, ఆ వృద్ధుడి సాహసానికి.

నిండు సభలో-తనను అవమానించిన ఆ వృద్ధుడి మీద పట్టరానంత కోపము వచ్చింది సింహకేతుడికి వెంటనే, "ఐతే నీకు ఒకరోజు గడువు యిస్తున్నాను. నేను నీ సేవకుడినని నిరూపిస్తే, నీకు మూడు వందల అవుల్ని దానం యిస్తాను. కానిపక్షంలో నిన్ను వధిస్తాను!" అన్నాడు.

అప్పటికి అవృద్ధుడు, అదే చిరునవ్వుతో "చిత్తం. అలాగే మహారాజా!" అన్నాడు.

తర్వాత, సభ ముగిసింది.

జి. రామలక్ష్మి